క్లుప్తంగా

డబుల్ బెడ్‌రూం ఇళ్లకు దరఖాస్తుల ఆహ్వానం

సాక్షి ఎఫెక్ట్..

బాల్కొండ: మండల కేంద్రంలో నిర్మించి, పంపిణీకి నోచుకోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. బాల్కొండలో 170 డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించగా, అధికారులు అందులో 100 ఇళ్లు పంపిణీ చేసి, 70 ఇళ్లను పంపిణీ చేయలేదు. ఈక్రమంలో పంపిణీ చేయని ఇళ్లపై ఈనెల 9న సాక్షి దినపత్రిక 'డబుల్ బెడ్ రూం ఇళ్లు కొందరికేనా' అనే శీర్షికన వార్తా కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు ఇళ్ల పంపిణీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 17నుంచి 27వరకు గ్రామ పంచాయతీలో అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారుడు ఆధార్‌కార్డు, రేషన్ కార్డులను జత చేసి దరఖాస్తు ఫారంను అధికారులకు అందించాలన్నారు.

పరీక్షలకు అనుమతించేలా చర్యలు తీసుకోండి



ఆర్మూర్‌టౌన్: తమను ఇంటర్నల్ పరీక్షలకు అనుమతించేలా క్షత్రీయ ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కళాశాల విద్యార్థులు కోరారు. ఈమేరకు వారు బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గజానన్‌కు వినతిపత్రం అందజేశారు. ఆర్మూర్ మండలం చేపూర్‌లోని క్షత్రీయ ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం బీటెక్ విద్యార్థులు పూర్తిగా ట్యూషన్ ఫీజులు అధారపడి చదువుతున్నారన్నారు. కాగ ప్రభుత్వం ఫీజు రియింబర్స్‌మెంట్‌ను కళాశాలలకు చెల్లించడం లేదని, విద్యార్థులు పూర్తి ట్యూషన్ ఫీజు చెల్లిస్తేనే ఇంటర్నల్ పరీక్షలకు అనుమతిస్తామని చెప్పడం సరికాదన్నారు. కళాశాల యాజమాన్యం తమను పరీక్షలకు అనుమతించే విధంగా చూడాలని తహసీల్దార్‌కు కోరారు.

జమిలీ ఎన్నికలు ఫెడరలిజానికి గొడ్డలిపెట్టు

రుద్రూర్: జమిలీ ఎన్నికలు ఫెడరలిజానికి గొడ్డలి పెట్టు అని, రాష్ట్రాల హక్కులను మోదీ ప్రభుత్వం కాలరాస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మండిపడ్డారు. మండల కేంద్రంలో బుధవారం సీపీఎం ఏరియా రెండవ మహాసభ నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలు నివేదికలను రూం పొందించారు. రమేష్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్రాల హక్కులపై కేంద్ర ప్రభుత్వ పెత్తనం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరు తప్పదని హెచ్చరించారు. నాయకులు శంకర్‌గౌడ్, గంగాధర్, సాయగౌడ్, రాములు, సాయిబాబు, లక్ష్మణ్, సుశీల తదితరులు పాల్గొన్నారు

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌లో సీజే బీడీ కంపెనీ హెడ్ ఆఫీస్ ఎదుట బుధవారం 'టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ' విలీన సభ వాల్ పోస్టర్లను ఐఎఫ్‌టీయూ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 20న నిర్వహించే సమావేశానికి కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. నాయకులు ముత్తెన్న, మనోజ్‌కుమార్, దేవదాస్, రాజేశ్వర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నందిపేట్‌లో ఇంటింటి సర్వే



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలో బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. మండలంలో డెంగీ జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో రాజనగర్ ప్రాంతంలో వైద్య సిబ్బంది సర్వే నిర్వహించారు. దోమల నివారణకు చర్యలు చేపట్టారు. దోమల మందు పిచికారీ, ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ వేయించారు. మండల వైద్యాధికారి ప్రవీణ్, సీహెచ్‌వో దేవన్న, పద్మావతి, భాస్కర్, సురేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణ కంచెలు ఏర్పాటు చేయరూ!

- బాల్కొండ మండల కేంద్రంలో ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు
- పట్టించుకోని ట్రాన్స్‌కో అధికారులు



సపీల్ కట్ట వద్ద..



బాల్కొండలోని బ్రహ్మపూరి వీధిలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

బాల్కొండ: మండల కేంద్రంలోని పలుచోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు లేక పోవడంతో ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో గ్రామస్తులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో సుమారుగా 25కు పైగా ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. కానీ ఎక్కడ కూడ వాటికి కంచెలు ఏర్పాటు చేయాలేదు. దీంతో పశువులు ట్రాన్స్‌పార్మర్ వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నాయి. అంతే కాకుండ మనుషలకు కూడ తిప్పలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కనే ట్రాన్స్‌ఫార్మర్లు ఉండటంతో వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. సమస్యను ట్రాన్స్‌కో అధికారులకు పలుమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో ఇలాంటి పరిస్థితి ఉంటే పల్లెల్లో ఎలా ఉంటుందో చెప్పనక్కర్లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదాలు సంభవించక ముందే మండల కేంద్రంలోని ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

పశువులకు టీకాలు తప్పక వేయించాలి



మదన్‌పల్లిలోని పశువైద్యశిబిరాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా పశువైద్యాధికారి జగన్నాథచారి



కోమన్‌పల్లి గ్రామంలో పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

మాక్లూర్: అన్ని గ్రామాల్లోనూ పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలని జిల్లా పశువైద్యాధికారి జగన్నాథచారి అన్నారు. మండలంలోని మదన్‌పల్లి, మదన్‌పల్లి క్యాంప్‌లలో మండల పశువైద్యాధికారులు నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల వైద్యశిబిరాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల పశువైద్యులు కిరణ్‌దేశ్‌పాండే, ఉమా సహేర్, సిబ్బంది ఆర్.కళ్యాణి, గంగాధర్, సుధీర్, పుష్ప, లక్ష్మీ రైతులు పాల్గొన్నారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం కోమన్‌పల్లి గ్రామంలో బుధవారం పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను మండల పశుసంవర్ధక శాఖ అధికారి లక్కం ప్రభాకర్ వేశారు. పశువైద్య సిబ్బంది రాజేశ్వర్, నాగార్జున, శ్రీనివాస్, అశోక్, గోపాలమిత్రలు రాజన్న, సురేష్ పాల్గొన్నారు.

రుద్రూర్: పోతంగల్ మండలంలోని దోమలెడ్గి గ్రామంలో పాడి పశువులకు పశువైద్యాధికారి సురేష్ టీకాలు వేశారు. సిబ్బంది సుదీర్ గౌడ్, గోపలమిత్ర తుకారాం ఉన్నారు.

బాల్కొండ: మండల కేంద్రంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువైద్యాధికారి గౌతంరాజు వేశారు. సిబ్బంది రాజు, ప్రణీత్, మల్లేష్, బషీర్ , వీడీసీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



దోమలెడ్గిలో..



బాల్కొండ మండల కేంద్రంలో..

ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి



బోధన్‌లో మానవహారం చేపట్టిన ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు

బోధన్‌టౌన్(బోధన్): ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోపాటు ఉపకార వేతనాల బకాయిలను విడుదల చేయాలని ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్యాల కరస్పాండెట్‌లు డిమాండ్ చేశారు. ఈమేరకు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం కళాశాలల నిర్వాహకులు, అధ్యాపకులు మానవహారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. మూడేళ్లగా ప్రభుత్వం ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యాసంస్థల యాజమాన్యాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని, అధ్యాపకులకు, ఇతర సిబ్బందికి వేతనాలు, కళాశాల భవనాల అద్దె చెల్లించ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే ఫీజు బకాయిలు, ఉపకార వేతనాలు విడుదల చేసి విద్యార్థులు, యాజమాన్యాల భవిష్యత్‌ను ఆదుకోవాలని కోరారు. కరస్పాండెంట్లు సూర్యప్రకాష్, రవి పటేల్, శ్రీధర్ రాజు, షేక్ రషీద్, కళాశాల ప్రిన్సిపాల్స్ గంగాధర్, హరికృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఏఐఎస్‌బీ ఆధ్వర్యంలో..



బోధన్‌లో మాట్లాడుతున్న ఏఐఎస్‌బీ నాయకులు

బోధన్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్‌బీ(ఆలిండియా స్టూడెంట్ బ్లాక్) జిల్లా అధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థులు తీవ్రంగా నష్టపో యే అవకాశాలున్నాయని తెలిపారు. నాయకులు గంగాప్రసాద్, సతీష్, శ్రీను, లోకేష్, మహేష్ ఉన్నారు.

రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది



పెర్కిట్(ఆర్మూర్): ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి, తీరా అధికారం చేపట్టాక కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని రైతు జేఏసీ నాయకుడు, ఆర్మూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఇట్టెడి లింగారెడ్డి ఎద్దేవా చేశారు. ఆలూర్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో వరి ధాన్యానికి రూ.500 బోనస్ ప్రకటించి ప్రస్తుతం సన్న రకానికి మాత్రమే బోనస్ అనడం సబబు కాదన్నారు. రుణమాఫీ అసంపూర్తిగానే నిలిచిపోయిందని అలాగే రైతుబంధు సైతం ఇవ్వకపోవడం చూస్తుంటే రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతుందన్నారు. ఇప్పటికైన ప్రభు త్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు సోమ ఎర్రన్న, మగ్గిడి నర్సయ్య, గడ్డం భూమా రెడ్డి, ఆకిడి శ్రీను, రాంచంద్రపల్లి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి



పెర్కిట్(ఆర్మూర్): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలంగాణ ఉద్యమ నాయకుడు అబ్బగోని అశోక్ గౌడ్ సూచించారు. పెర్కిట్‌లోని శ్రీవైష్ణవి అసోసియేషన్ ఆఫ్ కన్సల్టెన్సీలో ఓటు నమోదు కోసం బుధవారం ఆయన ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిగ్రీ మెమో లేదా ప్రొవిజనల్ సర్టిఫికేట్, ఓటరు ఐడీ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆదార్ కార్డుతో ప్రత్యేక కౌంటర్లలో తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రులు ఫారం నెంబరు-18లో తమ వివరాలను పొందుపరిచి నవంబరు 6లోగా ఓటును నమోదు చేసుకోవాలన్నారు. సందేహాలు ఏమైనా ఉంటే సమీపంలోని తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

సమాచారం..

■ నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బాల్కొండ: మెండోరా మండలం పోచంపాడ్‌లోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు ఏడీ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని గ్రామాల్లో నేడు ఉదయం 8.30 గంటల నుంచి 10.30 గంటల వరకు కరెంట్ ఉండదన్నారు. రైతులు, ప్రజలు గమనించాలని కోరారు.

■ నేడు జిల్లా సాఫ్ట్‌బాల్ బాలుర జట్టు ఎంపిక

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల క్రీడామైదానంలో గురువారం సబ్-జూనియర్ జిల్లా సాఫ్ట్‌బాల్ బాలుర జట్టును ఎంపిక చేయనున్నట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, గంగామోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు 01-01- 2010 తర్వాత పుట్టిన వారు ఉండాలన్నారు. అర్హత, ఆసక్తి గల క్రీడాకారులు సాఫ్ట్‌బాల్ అకాడమీ కోచ్ నరేష్‌కు ఉదయం 8గంటల లోపు రిపోర్ట్ చేయలని ఆయన సూచించారు.

చిన్నారులకు టీకాలు వేయించాలి

ఆర్మూర్‌టౌన్: చిన్నారులకు టీకాలు తప్పక వేయించాలని, టీకాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి అశోక్ అన్నారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డులో గల హెల్త్ సెంటర్‌లో బుధవారం ఆయన టీకాల సెంటర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. సబ్ యూనిట్ ఆఫీసర్ సాయి, హెల్త్, అసిస్టెంట్ ఆనంద్, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



సంక్షిప్తం

నలంద విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి నలంద హైస్కూల్ విద్యార్థులు సీబ్యాట్ ఒలంపియాడ్ పరీక్షలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం నలంద ప్రసాద్, నలంద సాగర్ బుధవారం తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఈ అభ్యాస అకాడమీ ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాలలో సదరు విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయుల సందీప్, సతీష్, శ్వేతా, అనూష ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జిరాయత్‌నగర్ విద్యుత్‌శాఖ కార్యాలయంలో బుధవారం ఆర్మూర్ ఏడీఈగా కృష్ణ బాధ్యతలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని సీజీఆర్‌ఎఫ్‌లో ఏడీఈగా విధులు నిర్వహించిన కృష్ణ ఆర్మూర్ ఏడీఈగా బదిలీపై ఇటీవల వచ్చారు.

అధికారులకు సన్మానం



ఆర్మూర్‌టౌన్: పెర్కిట్ ఏడీఈగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను, బదిలీపై వెళ్తున్న ఏడీఈ రాజేశ్వర్‌ను బుధవారం 327 యూనియన్ నాయకులు సన్మానించారు. నాయకులు సల్లశ్రీనివాస్, కార్యదర్శి చందర్, ప్రభాకర్, గణేష్,మారయ్య, అనిల్, భరత్, హరీష్ ఉన్నారు.

పేదలకు అన్నదానం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో బుధవారం ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా పేదలకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. క్లబ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, సభ్యులు ద్యాగ ఉదయ్, అంబల్ల తిరుపతి, విజయానంద్, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వరల్డ్ ఫుడ్ డే

రుద్రూర్: మండలంలోని ఆహర శాస్త్ర విజ్ఞాన కళాశాలలో బుధవారం వరల్డ్ ఫుడ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, రంగోలి, వంట తయారు చేసే విధానంపై పోటీలు నిర్వహించారు. డీన్ కల్పన విజేతలకు బహుమతులు అందచేశారు.

జిల్లా కళా ఉత్సవ్ పోటీలకు ఎంపిక



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మహ్మద్ మీన్హాజ్ బుధవారం తెలిపారు. సదరు విద్యార్థులను ప్రిన్సిపాల్ మీన్హాజ్, డైరెక్టర్లు విజయ్ కర్తన్, నాగేశ్వర్ రావు, మోహిసిన్ జాబ్రీ, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రొఫెసర్ సాయిబాబాకు ఘన నివాళి

బోధన్: పట్టణంలోని పీఆర్టీయూ భవన్‌లో బుధవారం సామాజిక ఉద్యమకారుడు, అమరుడు, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా సంతాప సభ నిర్వహించారు. ఈసందర్భంగా సాయిబాబా చిత్రపటానికి వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. వరదయ్య, గంగాధరప్పా, ఎండీ గౌస్, గడ్డం గంగులు, అహ్మద్, గౌతంకుమార్, మోసిన్, సాయికుమార్, సురేష్, దాలమల్క్ పోశెట్టి, లక్ష్మణ్ గౌడ్, నాగరాజు, ఖురేషి పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి సన్మానం

బోధన్: సాలూర జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని గోనే శ్రీ మహి ఇటీవల బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. ఈసందర్భంగా బుధవారం ఉపాధ్యాయులు విద్యార్థినిని, ఆమె తండ్రిని సన్మానించారు. ఎంఈవో రాజీ మంజుషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎంకు కృతజ్ఞత లేఖ



బాల్కొండ: రాష్ట్రంలో డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డికి బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం కృతజ్ఞత లేఖను పోస్టు చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, నాయకులు సంజీవ్, కుందారపు శ్రీనివాస్, యూనిస్, అన్వర్, ప్రవీణ్‌గౌడ్, విద్యాసార్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

టీచర్ కొలువు సాధించిన అన్నాచెల్లెలు



కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన బక్కూరి పోత లింగన్న, గంగముత్తు దంపతుల కొడుకు కృష్ణమూర్తి, కూతురు మానిక డీఎస్సీలో ఉత్తమ ర్యాంకులు పొంది ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కృష్ణమూర్తి అమీర్‌నగర్ ప్రాథమికోన్నత పాఠశాల, మానికకు సొంత గ్రామంలోనే ప్రాధమిక పాఠశాల కేటాయించారు. ఈసందర్భంగా బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో టీచర్ ఉద్యోగాలు సాధించిన అన్నాచెల్లెళ్లను గ్రామస్తులు సన్మానించారు. సామెర సుమన్, లింగన్న, రవి, మురళి, బక్కన్న, నారాయణ, సంపత్, ముత్తెన్న, అశోక్, శ్రీధర్, సత్యానంద్, తమ్మన్న, గంగారాం పాల్గొన్నారు.

ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు



వేల్పూర్: మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మంగారి ఆలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభానికి బుధవారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హోమాలు నిర్వహించారు. అలాగే భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. డీసీసీ చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి, వీడీసీ సభ్యులు విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు ఉన్నారు.

ఇందూరు తిరుమలలో ఆర్మూర్ ఎమ్మెల్యే పూజలు



మోపాల్: మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ వేద పండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి, ఆశీర్వదించారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు ద్యాప రవికుమార్ ఆధ్వర్యంలో పైడి రాకేశ్‌రెడ్డికి శ్రీరాముడి చిత్రపటాన్ని అందించి, సన్మానించారు. నాయకులు నవీన్‌రెడ్డి, లక్ష్మణ్, బండి సాయిలు, దండు కిరణ్, మేర సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగంలో చేరిన నూతన ఉపాధ్యాయులు



కమ్మర్‌పల్లి: మండలంలో బుధవారం 20 మంది నూతన ఉపాధ్యాయులు విధుల్లో చేరారు. ఇటీవల నిర్వహించిన డీఎస్సీలో ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఇటీవల అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. నియామకపత్రాలు అందుకున్న అభ్యర్థులు బుధవారం ఎంఈవో కార్యాలయంలో ఎంఈవోకు రిపోర్టు చేశారు. కమ్మర్‌పలి, చౌట్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లలో ఒకరు చొప్పున, కోనసముందర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఐదుగురు ఉపాధ్యాయులు విధుల్లో చేరారు. సెకండరీ గ్రేడ్ టీచర్స్ 15మంది రాగా, ఇందులో తెలుగు మీడియంలో 14 మంది, కొరు ఉర్దూ మీడియంలో స్కూల్‌లో చేరారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 -	మార్టిన్(తెలుగు)=9.00 3.30 10.10. జిగ్రా(తెలుగు)-12.10. వేట్టయన్(తెలుగు)-6.40
స్క్రీన్-2 -	దేవర పార్ట్-1 (తెలుగు) - 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3 -	వేట్టయన్ (తెలుగు) - 9.40. 4.00. 10.20. మా నాన్న సూపర్ హీరో (తెలుగు) - 1.10. 7.30
స్క్రీన్-4 -	విశ్వం (తెలుగు)- 9.30 12.45 4.00 7.15 10.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	విశ్వం(తెలుగు)-10.30 4.25 10.20 దేవర పార్ట్-1 (తెలుగు)- 7.10
స్క్రీన్-2	మా నాన్న సూపర్ హీరో -10.30.4.35 వేట్టయన్(తెలుగు)-1.30 7.30
స్క్రీన్-3	వేట్టయన్ - 10.30.4.20.10.30 మా నాన్న సూపర్‌హీరో - 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	జిగ్రా(తెలుగు)-12.15 దేవర పార్ట్-1(తెలుగు)- 3.35 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-7.10 మార్టిన్(తెలుగు)-10.10
స్క్రీన్-2	విశ్వం(తెలుగు)-12.35 3.50 7.05 10.20
స్క్రీన్-3	వేట్టయన్(తెలుగు)-11.50.8.30.10.00 మార్టిన్(తెలుగు)-3.20
స్క్రీన్ -4	మార్టిన్(తెలుగు)-10.00 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-1.10 జిగ్రా(తెలుగు) -7.20
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	మార్టిన్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,700	వెండి (కిలో)	96,000
22 క్యారెట్స్	72,612	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800